


# కరపత్రం

SINCE 2014

బుధవారం మే 14 2025 | సంపుటి :0 | సంచిక :211 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## సిందూరం తుడిచినవాని నట్టింటికి వెళ్లి నాశనం చేశాం:

# ఎయిర్‌బేస్‌లో మోదీ ప్రసంగం

**ఉగ్రవాదం అంతు చూస్తామంటూ భారత సైన్యం శపథం చేసిందని ప్రధాని మోదీ**



మిగతా 2లో

## ఒక పరీక్ష మిమ్మల్ని ఎప్పటికీ నిర్వచించలేదు: విద్యార్థులకు ప్రధాని మోదీ సూచన

దిల్లీ: సీబీఎస్ఈ 10, 12 తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు చెప్పారు. ఇది విద్యార్థుల దృఢసంకల్పం, క్రమశిక్షణ, కఠోర శ్రమకు దక్కిన ఫలితమన్నారు. ఈ పరీక్షల్లో విజయానికి దోహదం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతరుల పాత్రను గుర్తుంచుకొనే రోజు కూడా ఇదేనని పేర్కొన్నారు. సీబీఎస్ఈ పరీక్షల ఫలితాలు విడుదలైన అనంతరం ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

ముమ్ముందు వచ్చే అన్ని అవకాశాల్లో పరీక్షా వారియర్లు గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నా. ఇప్పుడు సాధించిన స్కోర్‌ల పట్ల కొంచె నిరుత్సాహంగా ఉన్న వారికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. ఒక్క పరీక్ష మిమ్మల్ని ఎప్పటికీ



నిర్వచించలేదు. మీ ప్రయాణం ఇంకా చాలా పెద్దది. మీ బలాలు మార్కుల పట్టికను మించిపోతాయి. ఎన్నో గొప్ప విషయాలు ఎదురుచూస్తున్నందున మీరు విశ్వాసంతో ముందుకు సాగండి. కొత్త విషయాలు నేర్చుకోవాలన్న ఉత్సుకతతో ఉండండి" అని సూచించారు.

## అప్పటి వరకు తెలంగాణ పిల్లలకు ఏపీలో స్థానికత్వం కల్పించాలి:

హైదరాబాద్: రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా: హరీశ్‌రావు

- భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.
- కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను అని ఆయన అన్నారు.
- కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా.. సహకరిస్తానని ఆయన అన్నారు.


హైదరాబాద్: భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా.. సహకరిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటా.. గీత దాటే వ్యక్తిని కాదు. నాపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని అప్పుడే ఖండించా. మా పార్టీ నేతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు" అని హరీశ్‌రావు వివరించారు.



# సిబిల్ స్కోర్‌తో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధం లేదు

భద్రాద్రి కొతగూడెం: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు.

సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం (మే 13) భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు.




2లో

## తిరుమలలో ఎల్లుండి నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తాం: మంత్రి ఆనం



2లో

## తెలంగాణలోని పలు జిల్లాలకు వర్ష సూచన.. ఆరెంజ్ హెచ్చరికలు జారీ

- ఉత్తర దక్షిణ ద్రోణి ప్రభావంతో పాటు ఉపరితల చక్రవాక ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.



2లో

## రామప్ప దగ్గర ఓపెన్ కాస్ట్ గనులను ఒప్పుకోం..

# తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ కవిత

%మీజ ఖుజఉ్ష్టు% ఎ ప్రపంచ చారిత్రక వారసత్వ సంపద అయిన రామప్ప దేవాలయం సమీపంలో ఓపెన్ కాస్ట్ గనులను ఏర్పాటు చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. సోమవారం రామప్ప రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2012లోనే రామప్ప ఆలయానికి 5 కి.మీ.ల దూరంలో ఓపెన్ కాస్ట్ మైన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తే అప్పుడు ఉద్యమ నాయకుడుగా కేసీఆర్ ఆ ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు.



2లో

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుబడిన ఉగ్రవాది..




2లో

# ఎపి చీఫ్ జస్టిస్‌తో సిఎం చంద్రబాబు భేటీ
## మర్యాదపూర్వక భేటీయేనన్న సిఎంవో

**కరపత్రం ప్రతినిధి అమరావతి,మే13 :**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. మంగళవారం విజయవాడలోని చీఫ్ జస్టిస్ నివాసంలో ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు- తెలుస్తోంది. ముఖ్యంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతోపాటు- ఇటీవల రాజధాని అమరావతిలో నిర్మాణాలకు సంబంధించి.. అందులో హైకోర్టు నిర్మాణ సముదాయం, జడ్జిల క్వార్టర్స్ నిర్మాణంతోపాటు- చీఫ్ జస్టిస్ నివాసానికి సంబంధించిన డిజైన్లను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాకూర్‌కు సీఎం చంద్రబాబు వివరించారని సమాచారం. అయితే ఈ భేటీ-లో చర్చించిన అంశాలను ఉన్నతాధికారులు ఎవరూ ధృవీకరించ లేదు. అయితే ఇది మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని ముఖ్యమంత్రి కార్యాలయం స్పష్టం చేసింది. మరోవైపు హైకోర్టుకు సైతం మే 12వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. దాదాపు నెల రోజులపాటు- సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి హైకోర్టుతోపాటు- అసెంబ్లీ, వివిధ భవనాల నిర్మాణాలకు -టె-ండర్లు పిలిచారు. ఆ -టె-ండర్లు సైతం ఇప్పటికే ఫైనల్ అయ్యాయి. మరోవైపు ఆ భవన నిర్మాణాల ఆకృతులకు సంబంధించిన -టె-ండర్లూ పూర్తయ్యాయి. వీటన్నింటిని పరిశీలించి సలహాలు సూచనలు తీసుకునేందుకే హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను సీఎం చంద్రబాబు కలిసి ఉంటారనే ఒక చర్చ ప్రధానంగా నడుస్తోంది.

# లంచం తీసుకుంటే పట్టుబడ్డ డిఎస్పీ
## సోదాలు చేయగా ఇంట్లో వంద బుల్లెట్లు లభ్యం

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,మే13:**
ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు- పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. దీంతో హయత్ నగర్‌లోని ఆయన నివాసంతో పాటు- మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు- ఉన్నట్లు- గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉ÷ూ పార్థసారథిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో చురుకుగా ధాన్యం కొనుగోళ్లు
## ఇప్పటీ వరకు 61.45 శాతం యాసంగి ధాన్యం సేకరణ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,మే13**
తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళ్లు పూర్తి అయినట్లు- పేర్కొనింది. మే 12వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది అన్నారు. ఇక, 2023- 24 సంవత్సరం ఇదే సమయానికి 29.88 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి.. 2022-23లో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు- చెప్పుకొచ్చారు. అయితే, గత ఏడాదితో పోలిస్తే యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసిందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. 2023- 24లో 7,178 కేంద్రాలు ఏర్పాటు- చేయగా.. ఈసారి 8,245 కేంద్రాలు నెలకొల్పింది. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగైంది.. మొత్తం 1.29 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తం 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.

# ఈతకు వెళ్లిన ఐదురుగు బాలుర గల్లంతు

**కరపత్రం ప్రతినిధి కడప,మే13**
వైఎస్ఆర్ కడప జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. చెరువులోకి ఈతకు వెళ్లిన ఐదుగురు బాలురు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది. చెరువులో గల్లంతైన మిగతా వారి కోసం పోలీసులు, గ్రామస్తులు గాలిస్తున్నారు. చెరువు వద్ద ఐదుగురు బాలురికి సంబంధించిన దుస్తులు ఉండడంతో ఐదుగురు నీట మునిగి నట్లు- భావిస్తున్నారు. ఈ విషాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ
## భారీగా తరలివచ్చిన భక్తులు

**కరపత్రం ప్రతినిధి శ్రీకాకుళం,మే13:**
డెంకాడ మండలంలోని అక్కివరం గ్రామంలో పైడితల్లమ్మ పండగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిమానోత్సవానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. గ్రామంలో ఈ పండగ 120 ఏళ్ల తరువాత నిర్వహించడంతో పెద్ద ఎత్తున యాత్రికలు వచ్చారు. సుమారు కోటి రూపాయల వరకు పండగ నిమిత్తం ఖర్చు పెట్టారు. గత నెల 22వ తేదీ నుంచి పండగ ఏర్పాట్లు- చేశారు. ఈ నెల నాలుగవ తేదీన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మేల తాళాలు ఊరేగింపుగా గ్రామ పొలిమేరలో ఉన్న గుడి నుంచి అమ్మవారిని గ్రామంలోనికి తీసుకు వచ్చారు. అప్పటి నుంచి గ్రామస్తులందరూ పూజలు నిర్వహించారు. మంగళవారం సిరిమానోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. సిరిమానును గ్రామానికి చెందిన పూజారి కంది వెంకటరమణ అధిరోహించాడు. ఈ సిరిమానును గ్రామంలో మూడుసార్లు తిప్పారు. గ్రామంలో 120 ఏళ్ల తర్వాత జరుగుతున్న పండగ కాబట్టి గ్రామస్తులు భారీగా బంధువులకు చెప్పుకొని ఒక్కొక్క ఇంటి నుంచి రెండు లక్షల నుంచి 5 లక్షల వరకు ఖర్చుపెట్టి పండగ ఘనంగా నిర్వహించారు. సిరిమానును ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర రావు, మాజీ జెడ్‌పిటిసి కంది సూర్యనా రాయణ, సర్పంచ్ కంది కిరణ్‌కుమార్ సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఎస్‌ఐ ఏ.సన్యాసి నాయుడు ఎటు-వంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు- చేశారు. పండగ సందర్భంగా గ్రామంలో డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేశారు. అమ్మవారి సిరిమానును వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, పూసపాటిరేగ వైసిపి మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైసిపి నాయకులు బాలి సత్యనారాయణ, కంది త్రిమూర్తులు, జనసేన, వైసిపి, టిడిపికి చెందిన పలువురు నాయకులు సిరిమానును

# తిరుమలలో ఎల్లుండి నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తాం: మంత్రి ఆనం

మొదటిపేజీ తరువాయి
తిరుమల: తిరుమలలో ఎల్లుండి (గురువారం) నుంచి వీఐపీ సిఫారసు లేఖలు స్వీకరిస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై ఎల్లుండి నుంచి బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పారు.మే 1 నుంచి జులై 15 వరకు సిఫారసు లేఖల బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు గతంలో తితిదే ప్రకటించింది. ప్రజాప్రతినిధులు, తితిదే బోర్డు సభ్యుల సిఫార్సు లేఖలు చెల్లవని వెల్లడించింది. ప్రోటోకాల్ వీఐపీలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు ఉంటాయని చెప్పింది. వేసవి సెలవుల దృష్ట్యా తితిదే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఆ గడువును తగ్గించి మే 15 నుంచి ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## తెలంగాణలోని పలు జిల్లాలకు వర్ష సూచన..
# ఆరెంజ్ హెచ్చరికలు జారీ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఉత్తర దక్షిణ ద్రోణి ప్రభావంతో పాటు ఉపరితల చక్రవాక ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. వీటితోపాటు క్యుములోనింబస్ మేఘాల వల్ల పగటిపూట ఉష్ణతీవ్రత, సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని తెలిపింది. రాగల నాలుగు రోజుల పాటు ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. పశ్చిమ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్టు చెప్పారు.
మరో వైపు నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతానికి చేరినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. రుతుపవనాల ఆగమనం దృష్ట్యా గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది.

# 60 ఏళ్ల క్రితమే 'దేవయ్య' దెబ్బకు పాక్ హడల్



పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నాశనం చేసింది. ఉగ్రవాదులకు వత్తాసు పలుకుతూ భారత్‌పై దాడులకు దిగిన పాక్ సైన్యాన్ని తోక ముడుచుకునేలా చేసింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ టార్గెట్ చేసిన పాక్ వైమానిక స్థావరాల్లో పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సర్గోదా కూడా ఉంది. పాక్‌కు ఎంతో కీలకంగా ఉన్న ఈ ఎయిర్‌బేస్ రన్‌వేను భారత్ క్షిపణులు సర్వనాశనం చేశాయి. సరిగ్గా 60 సంవత్సరాల క్రితం కూడా ఇదే స్థావరం భారత్-పాక్ మధ్య యుద్ధంలో కేంద్ర బిందువైంది.
1965 భారత్- పాక్ యుద్ధంలో సర్గోదా ఎయిర్ బేస్ కీలకంగా మారింది. భారత్‌కు చెందిన వింటేజ్ మిస్టెరీ-IV A, పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్-104 స్టార్‌ఫైటర్ యుద్ధ విమానాలు ఈ ప్రాంతంలోనే హోరాహోరీగా పోరాడాయి. ఈ పోరాటంలో భారత్‌కు చెందిన స్క్వాడ్రన్ లీడర్ ఏబీ దేవయ్య అమరుడయ్యారు. కొన్నేళ్ల వరకు ఆ విషయమే బయటకు రాలేదు. ఆయన ప్రాణాలు కోల్పోయిన 22 ఏళ్ల తర్వాత ఆయన భార్యకు.. భారత ప్రభుత్వం రెండో అతిపెద్ద సైనిక పురస్కారమైన 'మహావీర్ చక్ర'ను ప్రదానం చేసింది.

### అసలేం జరిగింది?
అది 6 సెప్టెంబర్ 1965. భారత్‌లోని ఆదంపూర్, హల్వారా, పఠాన్‌కోట్, జామ్‌నగర్ వైమానిక స్థావరలను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ వాయుసేన దాడులకు దిగింది. అప్రమత్తమైన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్.. ప్రతిదాడులు చేసింది. పాకిస్థాన్‌లోని సర్గోదా వాయుసేన స్థావరంపై బాంబుల వర్షం కురిపించింది. డస్సాల్ట్ మిస్టెరీ - %×ఎ౯ూ% యుద్ధవిమాన పైలట్ స్క్వాడ్రన్ లీడర్ ఏబీ దేవయ్య వీరోచితంగా పోరాడారు. అతడిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ అప్పటికి అత్యాధునికమైన పీఏఎఫ్ స్టార్‌ఫైటర్‌ను రంగంలోకి దించింది. ఫ్లైట్ లెఫ్టినెంట్ అంజద్ హుస్సేన్.. దేవయ్య ఫైటర్ జెట్‌ను వెంబడించాడు. వీరిద్దరి మధ్య గాల్లో భీకరపోరు సాగింది. చివరికి రెండు యుద్ధ విమానాలు పరస్పరం ఢీ కొని, పేలిపోయాయి.. అంజద్ హుస్సేన్ చాకచక్యంగా తప్పించుకోగా.. దేవయ్య మాత్రం ప్రాణాలు కోల్పోయారు. ఆ విషయం మిగతా భారత స్క్వాడ్రన్‌కు తెలియదు. మిస్సింగ్ అని రికార్డుల్లో నమోదు చేసేశారు.

### మరుగున పడిన దేవయ్య పోరాటం
దీంతో ప్రాణాలులొడ్డి దేశం కోసం పోరాడిన దేవయ్య పోరాట పటిమ మరుగున పడిపోయింది. ఆయన వీరోచిత పోరాటం కాలగర్భంలో కలిసిపోయింది. కానీ, బ్రిటిష్ వైమానిక చరిత్రకారుడు జాన్ ఫ్రికర్ రాసిన ' ఇండియా- పాకిస్థాన్ ఎయిర్ వార్ ఆఫ్ 1965' పుస్తకం విడుదలతో దేవయ్య పేరు మళ్లీ వెలుగులోకి వచ్చింది. అంజద్ హుస్సేన్, దేవయ్య మధ్య జరిగిన భీకరపోరును రచయిత ఆ పుస్తకంలో ప్రస్తావించారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా అనేక వాదనలు వినిపించాయి. కేవలం పాకిస్థాన్ తరఫున ప్రచారం చేయడానికే ఈ పుస్తకాన్ని ప్రచురించారని విమర్శలు వెల్లువెత్తాయి. వీటన్నింటికీ ఈ పుస్తకానికి సహ రచయితగా వ్యవహరించిన పీవీఎస్ జగన్ మోహన్ ఓ పాడ్‌కాస్ట్‌లో చెక్‌పెట్టారు. ఈ పుస్తకాన్ని నంబర్ 1 స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ ఓపీ తనేజా చదివారని, ఎఫ్-104 యుద్ధ విమానాన్ని దేవయ్య కూల్చివేశారని, ఆ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన భారత్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఏకైక వ్యక్తి కూడా ఆయనేనని భారత వాయుసేన అంగీకరించినట్లు తెలిపారు.

### మహావీర్ చక్ర దేవయ్య
అక్కడికి కొన్నాళ్ల తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ ఇద్రిస్ హసన్ లతీఫ్‌కు గ్రూప్ కెప్టెన్ తనేజా లేఖ రాశారు. మరణానంతరం ఏబీ దేవయ్య పేరును మహా వీర్‌చక్రకు ప్రతిపాదించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న భారత ప్రభుత్వం 1987లో దేవయ్య పేరిట అతని భార్యకు మహావీర్ చక్ర శౌర్యపురస్కారాన్ని ప్రదానం చేసి ఆయన సేవలను గుర్తించింది. ఆయన వీరోచిత పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ 'స్కై ఫోర్స్' పేరిట బాలీవుడ్‌లో సినిమాను కూడా రూపొందించారు. సాహసోపేతమైన ఈ భారత్ పైలట్ గురించి ఇప్పటి తరానికి తెలియకపోవచ్చు కానీ, సర్గోద ఎయిర్‌బేస్ ప్రస్తావనకు వచ్చిన ప్రతిసారీ, స్క్వాడ్రన్ లీడర్ దేవయ్య, అతని పోరాట పటిమ గురించి గుర్తు చేసుకోవాల్సిందే.

# సిబిల్ స్కోర్‌తో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు.
గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

# రామప్ప దగ్గర ఓపెన్ కాస్ట్ గనులను ఒప్పుకోం.. తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఆ ప్రయత్నాలను ముందుకు సాగనివ్వలేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ ఓపెన్ కాస్ట్ మైన్ పేరుతో బొగ్గు తవ్వకాలకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆలయానికి 5 కి.మీ.ల దూరంలో బ్లాస్టింగులు జరిపితే ఆలయం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప ఆలయంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో ఈ ఒక్క ప్రయత్నంతో తేలిపోతుందన్నారు. కేసీఆర్ ప్ర ప్రభుత్వంలోనే రామప్ప ఆలయానికి గుర్తింపు తెచ్చుకున్నామని గుర్తు చేశారు. అప్పుడు చిన్నపాటి పనులు పెండింగ్ లో ఉంటే ఏడాదిన్నరగా పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి సీతక్క ఇప్పుడు అందాల పోటీల కోసం పై పై మెరుగులు దిద్దుతున్నారని అన్నారు.
ములుగు నియోజకవర్గంలో రైతులు, ప్రజలు చనిపోతున్నా మంత్రి సీతక్క పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సీతక్కకు ప్రజలపై ప్రేమ ఉంటుంది తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత ఉండదా అని ప్రశ్నించారు. అకాల వర్షాలకు పంట దెబ్బతిని ఒక రైతు చనిపోయారని, ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఇదే నియోజకవర్గంలో ప్రజలు చనిపోయారని తెలిపారు. ఇంత జరుగుతున్నా మంత్రి సీతక్క ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తర్వాత సీతక్కకు అంతటి ప్రాధాన్యత ఉంటుందని స్వయంగా సీఎం చెప్పారని గుర్తు చేశారు. అంత ప్రాధాన్యం ఉన్న సీతక్క నియోజకవర్గ ప్రజలకు ఏ ఒక్క కొత్త పథకాన్ని కూడా అందించలేకపోయారని అన్నారు. కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వలేదని, ఉన్న పింఛన్ లు పెంచలేదని, మహాలక్ష్మీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. దేశ సరిహద్దుల్లో ఒకవైపు యుద్ధం జరుగుతుంటే మన ముఖ్యమంత్రి అందాల పోటీలకు హాజరయ్యారని.. ఈ ముఖ్యమంత్రికి, మంత్రి సీతక్కకు అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై లేదన్నారు.
నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తాం
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజపురంలో ఎరుకల నాంచారమ్మ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రామానుజపురంలో నాంచారమ్మ జాతరకు హాజరై నాంచారమ్మ తల్లికి పూజలు చేశారు. అనంతరం ఎరుకల కులస్తులతో కలిసి కవిత సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, 800 ఏళ్ల క్రితమే ఇక్కడ నాంచారమ్మ ఆలయం ఉన్నట్టుగా గురుతులు ఉన్నాయని తెలిపారు. ఈ జాతరలో పాల్గొనడానికి హైదరాబాద్ నుంచి 6 గంటల పాటు ప్రయాణించి వచ్చానని అన్నారు. నాంచారమ్మ ఆలయ నిర్మాణంతో పాటు జాతరకు ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు. మంత్రి సీతక్క సొంత నియోజకవర్గం కాబట్టి ఆమె చొరవ చూపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎరుకల నాంచారమ్మ జాతర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అత్యంత వెనుకబడిన ఎరుకల కులం వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ ఎరుకల ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్షుడు లోకిని రాజు, నాయకులు కేతిని రాజశేఖర్, లోకిని సమ్మయ్య, మానపాటి రమేష్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పట్టుబడిన ఉగ్రవాది..




మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే, దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# కొండవీడు కోటను అభివృద్ధి చేయండి
## కేంద్రమంత్రి షెకావత్‌ను కోరిన లావు

కొండవీడుకోటను గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవకాశాలున్నాయని నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దీని అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. మంగళవారం దిల్లీలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో ఎంపీ, ఎమ్మెల్యే భేటీ అయ్యారు. పల్నాడు జిల్లాలోని కొండవీడు కోటకు సంబంధించిన వివరాలను కేంద్రమంత్రికి ప్రత్తిపాటి వివరించారు. 2018లో రూ.40కోట్లతో కొండవీడు కోటకు ఘాట్ రోడ్డు వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో దీన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా మార్చవచ్చు. కోటకు ఇన్‌క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల్లో ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వివరాలు తెలుసుకొన్న కేంద్ర మంత్రి.. కొండవీడు కోటను ప్రపంచ వారసత్వ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

# రోడ్ల అనుసంధానంతో గ్రామ స్థాయిలో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం

- సంగారెడ్డి నియోజకవర్గంలో 90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు
- సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

సంగారెడ్డి నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రూ.90 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఆయన ప్రారంభం చేశారు. అనంతరం పోతిరెడ్డిపల్లి (ఎన్ హెచ్ 65 ) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు, కొండాపూర్ మండలంలోని మరే పల్లి నుచి సీత్రంకుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామ స్థాయిలో సంపదను సృష్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు.
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందనీ పేర్కొన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగ వంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందన్నారు. టి జి ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి చైర్మన్ రాంరెడ్డి, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,

# ఇందిరమ్మ ఇళ్ల కోసం మంత్రి పొంగులేటిని కలిసిన ప్రణవ్..



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 13**

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని,ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్.మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు.ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో నియోజకవర్గంలో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజాకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, దళారి వ్యవస్థ లేకుండా చూస్తున్నామని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జమ్మికుంట పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 13**

ఈనెల 17వ తారీకు శనివారం రోజున సాయంత్రం 5:00 నుండి శ్రీ రామ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం పంచముఖ హనుమాన్ దేవస్థానం నుండి ప్రారంభమై స్థానిక విశ్వేశ్వర దేవాలయం (బొమ్మల గుడి )వరకు వివిధ సాంస్కృత కార్యక్రమాలతో(ఒగ్గుడోల ప్రదర్శన, అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యాలు, మహిళలచే కోలాటాలు, మహిళచే బ్యాండు వాయిద్యాలు) కొనసాగును.

ఈ కార్యక్రమంలో స్థానిక గాంధీ చౌరస్తాలో స్వామీజీలు ప్రవచనం ఉండును.

శోభయాత్ర అనంతరం హనుమాన్ మాలధారణ స్వాములకు అల్పాహారం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల జమ్మికుంట లో నిర్వహించబడును.

ఈ కార్యక్రమంలో పురోహితులు సముద్రాల ప్రసాద్ ఆచార్యులు, కపర్తి శర్మ, బిజెపి పట్టణాధ్యక్షుడు కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు,సామల ప్రతాపరెడ్డి, మునిగంటి ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజయ్య, బచ్చు శివన్న, పంతాటి రవీందర్ పొనగంటి రవికుమార్ (పీజేఆర్), ఉడుగుల మహేందర్, కొండ్ల నగేష్, మరి అవినాష్, సంద మహేందర్, కైలాస కొట్టి గణేష్, ఎగ్ ని చందు, యమసాని సమ్మయ్య, దాసరి రవీందర్, బుర్ర శివయ్య, ఎక్కటీ శ్రీధర్, ఎక్కడి శ్రీనివాస్, గుడ్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించిన మండల విద్యాధికారిణి



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 13**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని కొండూర్ కాంప్లెక్స్ కాకతీయ ఈ-టెక్నో పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను మంగళవారం మండల విద్యాధికారిణి ప్రారంబించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...
విద్యార్థులు వేసవి శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్ స్కిల్స్, క్రియేటివ్ రైటింగ్, డ్యాన్స్, కరాటే, యోగా, ధ్యానం తదితర వాటిని నేర్చుకోని, మంచి చదువులు చదివి ముందుకు వెళ్లాలని మండల విద్యాధికారిణి హేమలత అన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇంగ్లీష్ స్కిల్స్, రైటింగ్ క్రియేటివ్, డ్యాన్స్, కరాటే, యోగా, ధ్యానం నేర్పిస్తున్నట్లు తెలిపారు. వీటిన్నిటిపై నైపుణ్యం సాధించినప్పుడే సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు దక్కుతాయన్నారు. శిక్షణలో భాగంగా విద్యార్థులతో ద్యానం, ఉపన్యాస, వ్యాసరచన, క్రీడా పోటీలలో పాల్గొనేలా శిక్షణ ఇస్తామన్నారు. ప్రతి రోజు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు శిక్షణ ఉంటందన్నారు. అనంతరం 12గంటలకు విద్యార్థులకు స్నాక్సును అందించి ఇంటికి పంపిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డ్యాన్స్, కరాటే మాస్టర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీఅధ్యక్షులు కుల రాజకీయాలు చేయడం సిగ్గుచేటు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యామ్



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 13**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ నిన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్ లో ఈటల రాజేందర్ గురించి మాట్లాడుతూ ఈటల రాజేందర్ రెడ్డి కులానికి చెందిన వాడివా లేదా ముదిరాజువ అని మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని భావిస్తూ, జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ మాట్లాడితే, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక బీసీ అయి ఉండికూడా ముదిరాజ్ బిడ్డ అయిన ఈటల రాజేందర్ గురించి మాట్లాడడం సిగ్గుమాలిన చర్యగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరుష పదజాలంతో ఈటల రాజేందర్ ని విమర్శించినప్పుడు పిసిసి అధ్యక్షులు జగ్గారెడ్డిని మందలించడం మానేసి ప్రజా ప్రజా నాయకుడు ఈటల రాజేందర్ కులం పై విమర్శ చేయడం సిగ్గుమాలిని చర్య అని అన్నారు.

తెలంగాణ సభ్య సమాజం తలదించుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజా పాలనను పక్కనపెట్టి కులాలతో రాజకీయ చేయడం కాంగ్రెస్ పార్టీకి ఆనవాయితీగా మారిందని వారు హెద్దేవ చేశారు. సమైక్యవాది అయిన జగ్గారెడ్డి తెలంగాణ ఉద్యమ నాయకుల పైన ఆనాడు దాడులు చేయించడమే కాకుండా సమైక్యరాగం పాడిన తెలంగాణ ద్రోహి గుర్తు చేశారు. ప్రజా పక్షపాతి నాయకుడైన ఈటెల రాజేందర్ పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. బీసీ, ముదిరాజ్ కులానికి చెందిన ఈటెల రాజేందర్ కులం గురించి మాట్లాడడం పిసిసి అధ్యక్షులకు తగదని వారి సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్ తెలంగాణ కోసం ఆనాడు కొట్లాడితేనే ఈనాడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని, పిసిసి ప్రెసిడెంట్ గా మహేష్ కుమార్ అయ్యాడని గుర్తు చేశారు. ఈటెల రాజేందర్ ప్రజా సమస్యల పైన మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు కులం గురించి మాట్లాడడం తెలంగాణలోని బహుజన జాతిని అవమానపరిచినట్టుగా మాట్లాడడం తగదని వారు గుర్తు చేశారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తప్పక గుణపాఠం చెప్తారని సందర్భంగా వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చవలసిందిగా గుర్తు చేశారు.

# స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థులను అభినందించిన డీఈవో గంగాధర్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే, 13**






కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కు కరీంనగర్ డీఈఓ(ఎఫ్ ఏ సి ) జిల్లా విద్యాశాఖ అధికారి వి. గంగాధర్ హాజరయ్యారు వారిని కళాశాల అధ్యాపకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యకమంలో భాగంగా 'ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి స్టేట్ ర్యాంక్ సాధించిన సమ్మెట చరణ్, రిత్విక్ లను డీఈవో గంగాధర్ అభినందించారు. కళాశాల లో మంచి మార్కులు సాధించిన జనరల్ నుండి టీ.అజయ్, టీ.అశోక్,బి.ప్రకాష్, ఇ. అక్షర, ఐ. స్పందన, ఎండీ. కలిమోద్దీన్ వొకేషనల్ నుండి జి. సాత్విక, వి. కిరణ్. పి. అవినీష్, వి. లావణ్య. పి. రాజేష్ , ఎస్. సౌమ్య ఏ. నరేంద్ర,బి.ప్రియాంక విద్యార్థి విద్యారులను డీఈఓ గంగాధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ విశ్వనాధ్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు

# గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

గౌతమ బుద్ధుడు ప్రపంచానికి జ్ఞానాన్ని అందించాడని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకట్ అన్నారు. మంగళవారం గోదావరిఖని మానసిక వికలాంగులకు గౌత బుద్ధుడు జయంతి సందర్భంగా పండ్లు పంపించేసి ఆయన మాట్లాడారు. రాజవంశంలో పుట్టినప్పటికీ రాజ్యాన్ని వదిలి సర్వము త్యాగం చేశారని కొనియాడారు. దుఃఖంతో కూడిన చావు పుట్టుకల మర్మం ఏంటో తెలుసుకోవాలని అతి చిన్న వయసులోనే జ్ఞాన సముపార్జనకి బోధి చెట్టు కింద ఎంతో కాలం తపస్సు చేసి జ్ఞానోదయం పొందారన్నారు. గౌతమ బుద్ధుని బోధలు మరువ లేనివని అన్నారు. గౌతమ బుద్ధుని బోధనల గురించి వారి పుట్టుక ప్రత్యేకతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ లాయర్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పెరిక మనోహర్, కోశాధికారి పులిపాక ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆసంపల్లి రవి, జాయింట్ సెక్రెటరీ ఇరుగురాల సంతోష్, కాదాశి శేఖర్, సభ్యులు గొర్రె రమేష్, విద్యార్థులు, ఆధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
బుధవారం మే 14 2025

# సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**- నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న...**



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్నతెలిపారు.ఈ పుష్కరాలు ఈనెల 15 నుంచి 26వరకు జరుగుతాయని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం డిపాజిట్ లేకుండా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు.బుకింగ్ కోసం ఆర్మూర్ :7382843133,బోధన్:9849500725,నిజామాబాద్ :9959226022,బాన్స్ వాడ:9491105706,కామారెడ్డి : 7382843747 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# గంజాయి విక్రయిస్తున్న పలువురిపై కేసు నమోదు




**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
గంజాయి విక్రయిస్తున్న పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే.. ఎన్డీపీఎస్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సోమవారం రాత్రి ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం నిర్వహించిన తనిఖీల్లో వేల్పూర్ గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న యాళ్ల రిశ్వంత్ ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 750 గ్రా.గంజాయిని,బైకు,సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ఆర్మూర్ పట్టణంలో సోదాలు నిర్వహించి షేక్ సమీర్,షేక్ కలీం అనే వ్యక్తుల నుంచి 2.3 కిలోల గంజాయిని,రెండు బైకులు,సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో సీఐ వెంకటేష్,ఎస్సై నరసింహ చారి,సిబ్బంది భూమ,న్నగంగారాం,విష్ణు,సాయి కుమార్ పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు అందజేత



**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ టౌన్,మే 13 :**
ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును డీఈఓ కార్యాలయంలో ఏడీ నాగజ్యోతికి అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కనీస వేతనాల అమలు కోసం,పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.ఈ సమ్మెలో కేజీబీవీ,మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొంటారన్నారు.ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత,నాయకురాలు రాధా, సువర్ణ,తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి తెలంగాణ ఉమెన్స్ ఫుట్బాల్ లీగ్ టోర్నమెంట్

**- జిల్లాలో మొట్టమొదటిసారి ఫ్లడ్ లైట్స్ వెలుతురులో...**
**- ఇండియా జట్టుకు క్వాలిఫై అయిన క్రీడాకారులు పాల్గొంటున్నారు...**
**- విజేత జట్టు ఇండియా ఉమెన్స్ లీగ్ 2 కు క్వాలిఫై అవుతుంది...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
ఈనెల 15 నుంచి 22 వరకు తెలంగాణ ఉమెన్స్ లీగ్ ఫుట్బాల్ టోర్నమెంట్ స్థానిక ఉమెన్స్ కాలేజ్ క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ చైర్మన్ మంతెన రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఫుట్బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఫారూక్ జావిద్ ల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు జట్లు డీకే ఆర్ ఫుట్బాల్ క్లబ్, పీకేఆర్ ఫుట్బాల్ క్లబ్,మెదక్ ఫుట్బాల్ అసోసియేషన్ జట్టు,యెర్రపల్లి సరస్వతి ఎఫ్ సి జట్టు,కేర్ ఫుట్బాల్ అకడం జట్లు పాల్గొంటున్నాయని,బి ప్రతి జట్టులో ఇతర రాష్ట్రాల ముగ్గురు క్రీడాకారులకు అనుమతి ఉందని,ఈ టోర్నమెంట్లో ఇండియా క్యాంపుకు ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఆడుతున్నట్లు ఆయన తెలిపారు టోర్నమెంట్ కన్వీనర్గా డాక్టర్ కవితా రాణి ఆర్గనైజింగ్ సెక్రటరీ యెర్రం సుధీర్ వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ టోర్నమెంట్ లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ టోర్నమెంట్ విజేత ఇండియన్ ఫుట్బాల్ ఉమెన్స్ లీగ్ కు క్వాలిఫై అవుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారి ఫ్లడ్ లైట్స్ లో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ నెల 15న టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి...

## ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఫయాజోద్దీన్...

**కరపత్రం ప్రతినిధి బోధన్ మే 13..**
స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంఐఎం పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఫయాజోద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పార్టీ పట్టణ నూతన కమిటీ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 20 సీట్ల కంటే ఎక్కువ సీట్లు గెలిచి ఎవరి మద్ధతు లేకుండా చైర్మన్ సీటును కైవసం చేసుకుంటామని వెల్లడించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచెయ్యాలని సూచించారు. పార్టీ





వ్యవస్థాపకులు ఎం.పీ.అసదోద్దీన్ ఓవైసీ మన పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరు పార్టీ కోసం పనిచేయాలని కోరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక సమస్యల పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షులు ఇలియాస్ తో పాటు




ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మజాజ్ అలీ, నాయకులు షమీ, ఖదీర్, వాజీద్, మాజీ కౌన్సిలర్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సీబీఎస్ఈ పది ఫలితాలలో ఎన్బిఎస్ విద్యార్థుల ప్రభంజనం


SUHAVI BANSAL
490/500


ARIJITH BHOWMICK
464/500


PARSA LASYA
444/500


MACHARLA NEHAN REDDY
456/500


BASHETTY TANMAY
466/500

**- తెలంగాణ టాపర్గా నిలిచిన సుహావిభన్సల్ 490/500...**
**- 100 శాతం ఉత్తీర్ణత...**

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**
సీబీఎస్ఈ విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.సుహావి బన్సల్ 490 బై 500 మార్కులు సాధించి జిల్లా టాపర్గా నిలువగా,బాసెట్టి తన్మై 466/500 హరిజిత్ భౌమిక్ 460/500 మంచెర్ల నిహాన్ రెడ్డి 456 /500 పార్సా లాస్య 444/500 ఉత్తమ మార్కులు సాధించారనీ,తమ పాఠశాలల నుండి ఒక 128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుగా 128 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని పాఠశాల చైర్మన్ ఖ్యాతం సంతోష్ కుమార్ కరస్పాండెంట్ క్యాతం శ్రీదేవి లు తెలిపారు.విద్యార్థుల విజయం వెనుక ఉన్న ప్రధాన శక్తిగా ఉపాధ్యాయుల అంకితభావం,నియమితమైన శిక్షణ నిలిచిందని వారు తెలిపారు.పరీక్షలకు ముందు ప్రత్యేక బోధనా తరగతులు,మాడల్ టెస్టులు,వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను సన్నద్ధం చేసిన ఉపాధ్యాయుల కృషి ఫలితాల రూపంలో కనిపిస్తోందనీ అన్నారు.ఇది టీమ్‌వర్క్ విజయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశనం కలిసికట్టుగా ఈ ఫలితాలకు దోహదపడినట్టు పేర్కొన్నారు.విద్యార్థులు విజయం సాధించినందుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు.ఈ విజయం పట్ల పాఠశాల హెచ్ఆర్ లత,వైస్ ప్రిన్సిపాల్ సరిత,అధ్యాపక బృందం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# 1997-98 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ స్పోర్ట్స్,మే 13 :**
నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని ముచ్కూర్ గ్రామం జెడ్ఎచ్ఎస్ పాఠశాలలో 1997-98 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 28 సంవత్సరాల అనంతరం మళ్లీ ఒక్కచోట చేరి,ఒక భావోద్వేగపూరిత ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.సుమారు 27 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.ఈ సందర్భంగా విద్యార్థులు తాము విద్యాభ్యాసం చేసిన ప్రాంగణానికి పునఃచేరి,తమ గురువులను సన్మానిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి,గారడీలు వేసి,వారి సేవలను గుర్తుచేసుకుంటూ ఘనంగా సన్మానించారు. విద్యార్థులంతా తమ బాల్య స్మృతులను పంచుకుంటూ హర్షాతిరేకంతో




కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పలు రంగాలలో స్థిరపడి,ఉపాధ్యాయులు,ప్రభుత్వ ఉద్యోగులు,వ్యాపారవేత్తలు,పోలీస్ శాఖలో ఉద్యోగులు మొదలైన విభిన్న వృత్తులలో ఉన్నారు.వారు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ప్రేరణనిచ్చే కార్యక్రమాలు చేపట్టడం,అవసరమైన




వనరులందించడానికి సహకరించడమనే సంకల్పాన్ని వెలిబుచ్చారు.ఈ కార్యక్రమానికి పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు,ప్రస్తుత ఉపాధ్యాయులు,విద్యార్థి నాయకులు మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.సభా కార్యక్రమం సజావుగా సాగింది.చివరగా విందుతో ఈ సమ్మేళనం ఘనంగా ముగిసింది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...

**కరపత్రం ప్రతినిధి బోధన్ మే 13..**
బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు. మంగళవారం అమ్దాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. గ్రామంలో అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అదే విధంగా నిరుపేదలు ఇండ్లు లేని వారు L3 (ఇండ్లు ఉండి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు) లో నమోదు చేయబడ్డాయని అన్నారు. ఇలాంటి వారిని క్షేత్ర సాయిలో పరిశీలించి వారిని



L1(స్థలం ఉండి ఇల్లు లేని వారు గా) లో నమోదు చేయాలని, అలాగే గ్రామంలో నిర్మాణం అయి ఉన్న డబల్ బెడ్ రూమ్ లను పేదలకు ఇవ్వాలని బీజేపీ బోధన్ రూరల్ మండల శాఖ తరపున ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో



భారతీయ జనతా పార్టీ బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, శక్తి కేంద్రం ఇంచార్జి లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఉన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

**కరపత్రం ప్రతినిధి బోధన్ మే 13..**
ప్రతి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లి, అమ్దాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి విచ్చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ బెల్లిడిగ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఆయా







గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.